నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 08 మే 2024 పేజీలు 8

## దందాలు చేసే సంస్కృతి నాది కాదు-గద్దె రామ్మోహన్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం, పదిమందికి సాయం చేయడమే తప్ప, ప్రజల వద్ద దంధాలు చేసి వసూలు చేసుకోవడం తనకు తెలియదని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు.



మంగళవారం 2వ డివిజన్ మసీదు రోడ్, యారం వారి వీధి, కార్మిక నగర్, పడవలరేవు ఏరియాలలో గద్దె రామమోహన్ తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్ధులగా పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని గద్దె రామమోహన్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాచరిక పాలన నిర్బంధం పాలన కొనసాగుతుందని దీనికి ఈ నెల 13న చరమ గీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. బలహీన వర్గాలను ఇబ్బందులు పెడుతున్న జగన్ రెడ్డి ఆయన పార్టీ నాయకులు పేదల తరువాయి 2లో..

## 'గద్దె' దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

### వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్: 6వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ అమర్ నాథ్ తో కలిసి తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు



తెలుసుకుంటూ వైసిపి హయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ ముందుకు సాగారు.ఈసందర్భంగాదేవినేని అవినాష్ మాట్లాడుతూ సామాన్య ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులు కల్పించాం, కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు.టిడిపి హయాంలో ఓడిపోయిన డివిజన్ లో ఒక్క తరువాయి 2లో..

## కె యూ లో శరవేగంగా భవనాల నిర్మాణం



4లో..

## జగన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే..!

### అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్,మేజర్‌న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్ చుట్టుకుంట ముత్యాలమ్మ గుడి వద్ద నుండి మాచవరం డౌన్ వరకు జనసేన, భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలనలో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని, జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందని



అన్నారు.దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా తరువాయి 2లో..

## ఓటు హక్కును వినియోగించుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది



5లో..

## పిట్టల దొరలు సూట్ కేసులతో తిరుగుతున్నారు : ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం 55 వ డివిజన్ కార్పొరేటర్ సిరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఎర్రకట్ట కొండ ప్రాంతంలో ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివృద్ధి వివరిస్తూ, జరగబోవు ఎన్నికల్లో పెత్తందారుడికి సామాన్యుడికి



జరగబోవు సంగ్రామంలో జగన్మోహన్ రెడ్డి సైన్యములో ఒకడైనటువంటి షేక్ ఆసిఫ్ గెలుపుకి అల్లా, అమ్మవారి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని, పగటి వేషధారులు పశ్చిమ లో పర్యటిస్తున్నారు ఓటర్లు జాగ్రత్త అని సూచించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ అవినీతి పరుడు, బ్యాంకులను ముంచిన సుజనా చౌదరి వంటివారికి టికెట్లు అమ్ముకుని మీరు మా గురించి మాట్లాడటం అంటే జనం నవ్వుతున్నారనీ బిజెపి పై విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదా నుంచి పోలవరం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్ వంటి అనేక హామీలను చంద్రబాబుతో కలిసి అటకెక్కించారు.చంద్రబాబు తరహాలో మీరు కూడా గతంలో చేసిన మంచిని వివరించి ఓట్లు అడగటానికి ఏమీ లేకపోవడం వల్లే మీరు ఇలా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అందరికీ తెలుసు.మీరు రాష్ట్రానికి చేసిన ద్రోహం పై ప్రజలు నిలదీయకుండా ఉండేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు మతం పేరిట, ముస్లిం రిజర్వేషన్లు పేరిట రాద్దాంతం చేస్తున్నారనీ అన్నారు. ఉత్తరాదిలో బీజేపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం వల్లే ఇప్పుడు దక్షిణాదిలో అయినా కొన్ని సీట్లు గెలవాలని చంద్రబాబు వంటి అవకాశవాదులను అడ్డం పెట్టుకుని మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు.ఎందుకంటే మా ప్రభుత్వం తొలి రోజు నుంచి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోంది. ప్రజలకు సంక్షేమ ఫలాలను గడప వద్దకే చేర్చింది. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవం తో జీవించేలా చూసింది.

కాబట్టి వంచనకు, సామక్షేమానికి, తరువాయి 2లో..



సంక్షేమం అభివృద్ధి ప్రత్యేక హూదా కోసం

## కాంగ్రెస్‌కి ఓటు వేయండి

మందా వజ్రయ్య 3లో

## టిడిపి వీడి వైసీపీలోకి చేరికలు



4లో..

## వైసీపీ పాలనలో సహజ వనరుల దోపిడి

### -ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా
### -పారిశ్రామికవేత్తలకు తగ్గిన ఆసక్తి
### - పెట్టుబడులు వెనక్కి
### - ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం,మే7, మేజర్‌న్యూస్ :సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. మంగళవారం ఉదయం ఆయన గన్నవరం మండలం బి.బి గూడెం, గొల్లనపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్డీయే కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా ఎదురేగి ఘనస్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)
## జగన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే.!

ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 20 రూపాయలు పైనే పెంచారని ఆరోపించారు.సంక్షేమం–అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబుకి మాత్రమే ఉందని తెలిపారు.

నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల లొనే బట్టబయలైందన్నారు. ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబు అయితేనే న్యాయం చేస్తారని, తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదేనని ధీమా వ్యక్తం చేశారు.

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ %=ుజ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగిందని తెలిపారు.

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని ని సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బొండా ఉమా మహేశ్వర రావు గారికి గెలిపించుకోవాలని కోరారు.

### 'గద్దె' దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

కార్యక్రమం కూడా చేయలేదని తెలిపారు.వైసిపి మాత్రం దానికి భిన్నంగా అభివృధి కార్యక్రమాలు చేసి కుల మతాలకతీతంగా పథకాలు అందించి సేవ చేశామని తెలిపారు.తూర్పు నియోజకవర్గ అభివృద్ధి నీ ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ గాలికి వదిలేశారని ఆరోపించారు.గద్దె కి నియోజకవర్గ ప్రజలు పై యెందుకు అంత కక్ష అని నిలదీస్తున్నారన్నారు.జగన్ చేసినన్ని అభివృధి కార్యక్రమాలు గద్దె తన రాజకీయ జీవితంలో ఎప్పుడైనా చూశారా అని ఆయన ప్రశ్నించారు.వైసిపి ప్రజా పాలనా,,టీడీపి దౌర్జన్య పాలనకు మధ్య పోటీ జరుగుతుందన్నారు. ప్రజలు అందరూ జన్మభూమి కమిటీ లు వద్దు అని,సచివాలయం వ్యవస్థనే కోరుకుంటున్నారన్నారు.కరోనా కష్టకాలంలో ప్రజలకు జగన్ అండగా నిలిచారని,కొండ ప్రాంతాల ప్రజను టీడీపి హయాంలో నిర్లక్ష్యం చేశారన్నారు.వైసిపి గెలుస్తుందని తెలిసి గద్దె రామ్మోహన్ బేలన్స్ కోల్పోతూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాకు ఒక్క అవకాశం ఇస్తే మీకు సేవ చేసుకుంటానని,మీ కుటుంబంలో ఒకడిగా ఉంటానని తెలిపారు.

### దందాలు చేసే సంస్కృతి నాది కాదు

పొట్ట కొడుతున్నారు. రౌడీయిజం చేయడం, కమీషన్లు చేయడం తన నైజం కాదని, ప్రశాంత వాతావర ణంలో ఒవకిరి ఒకరు సాయం చేసుకుంటు, అభివీద్ధి దిశగా ముందుకు సాగాలనే విధంగా ముందుకు సాగుతున్నా నన్నారు. శాంతిభద్రతలు సమన్వ యం కోసమే ఎవరితో తగాదాలుకు పోకుండా ఉంటున్న తనను ఆశీర్వదించాలని గద్దె రామ మోహన్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణ ప్రసాద్, ఎలిశల శ్రీనివాస్, వెల్లంకి సుధాకర్, పి.రత్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.

### పిట్టల దొరలు సూట్ కేసులతో తిరుగుతున్నారు

పేదలకు– పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో వార్ వన్ సైడే.. వన్స్ మోర్ జగనన్న అనే నినాదం ప్రతి గడపలో వినిపిస్తోంది. కాబట్టి మీ



కూటమి ఓటమి తథ్యం. అవకాశవాదులను, ఆర్థికనేరస్తులను నమ్ముకున్న బీజేపీకి తీవ్ర భంగపాటు తప్పదు.సుజనా సూటు బూటు సర్దుకో. ఈ ఎర్రటి ఎండలకు సుజనా రంగు మారుతున్నారని ఆసిఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జముల పూర్ణమ్మ, సుభాని ఖాన్, షేక్ సలీం, జిఎంసి భాష వెంకటలక్ష్మి, జీవన్, దుర్గా భవాని, పద్మ, ఏనుగుల సునీల్, గని, ఆర్కే రెడ్డి ,వసంత, డేవిడ్, వడ్డాది అనిత తదితర నాయకులు పాల్గొన్నారు.

### వైసీపీ పాలనలో సహజ వనరుల దోపిడి

మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి – జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం సద్వినియోగం చేసుకోవాల్సిన సహజ వనరుల్ని అవినీతి, అక్రమాస్తుల సంపాదన కోసం వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ప్రకృతి విధ్వంసం క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్ర ప్రజల సంపద వేల కోట్లు దోచుకొని భవిష్యత్తు తరాలు సహజ వనరులను దూరం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్లలో జరిగిన ప్రకృతి వినాశనం, సంపద ధ్వంసం పై జ్యూడిషియల్ విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకుంటామని, ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన సహజ వనరుల్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రం బాగు కోసం ఉపయోగించేలా తెలుగుదేశం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణాల నిలుపుదల, ప్రజావేదిక కూల్చివేతతో మన రాజధాని బ్రాండ్ ఇమేజ్ ను దారుణంగా డ్యామేజ్ చేశారని, తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాలిచ్చేందుకు వచ్చిన ప్రపంచ బ్యాంక్, ఏషియన్ బ్యాంక్ లు వెనక్కి వెళ్ళిపోయాయని, కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం సడలిందని అన్నారు. మన ప్రభుత్వం రాగానే రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి, నిలిచిపోయిన రాజధాని పనులను శరవేగంగా పూర్తిచేసి, తిరిగి రాష్ట్ర ఇమేజ్ ని మెరుగు పరచి ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలపై భారం మోపుతూ, కార్మిక హక్కులను హరిస్తున్న వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాల్సిన భాద్యత ఆయా వర్గాలపై ఉందని అన్నారు. తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని దీనిని అమలు చేసే శక్తి, సామర్థ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. పేద ప్రజలకు సేవ చేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని ధృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజు గ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, దాసరి విజయ రామారావు, పలగాని వేణు, యనమదల సతీష్, గణపవరపు శాంతకుమారి, కంచర్ల సూర్య, జూపల్లి సురేష్, మండవ లక్ష్మీ, బోడపాటి రవి కుమార్, నల్లబాబు, బుల్లిబాబు, మాచినేని సుధీర్, మండవ అన్వేష్, లావు వంశీ, యనమదల సుబ్బారావు, అంకెం రామారావు, తోట గిరి ప్రసాద్, అంకెం నాగరాజు, పిల్లి రామారావు, గుండ్రం రాము, నిమ్మకూరి ప్రతాప్, బడుగు గోపి, కొలుసు రాంబాబు, పులపాక దేవకుమార్, సుధాకర్, మెండెం సుబ్బారావు మరియు టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధం:మాజీ మేయర్ తాడి శకుంతల

**–జగన్ పాలనపై విమర్శనాస్త్రాలు**
**–ప్రజా స్వామ్య హక్కులు కాలరాస్తున్న జగన్**
**–ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తక్షణం రద్దు చేయాలి**
**–పిచ్చి తుగ్లక్ పాలను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం**
**–వ్యవస్థల్ని తారుమారు చేసేందుకు జగన్ ప్రయత్నం**
**–మూడు వేల రూపాయల పెన్షన్ అన్ని సమస్యలకు పరిష్కారం కాదు**
**–ఈ ఎన్నికలు అన్యాయం, అవినీతి, న్యాయం ధర్మం మధ్యపోరాటం**
**–జగన్ తీరు రాజ్యాంగ విరుద్దం..చట్ట విరుద్దం**
**–ప్రధాని మోదీ యాత్రను విజయవంతం చేస్తాము**
**–ప్రధాని రాకను స్వాగతిస్తున్న ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గ ప్రజలు**

విజయవాడ, మేజర్ న్యూస్ : జగన్ ప్రజల ఆస్తుల్ని, పొలాల్ని దోచుకోవటానికి జగన్ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజా హక్కులతో చెలగాడటం ఆడటమేనని, ప్రజా హక్కుల్ని కాలరాస్తున్న జగన్ కి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా వున్నారని విజయవాడ మాజీ మేయర్, తెలుగుదేశం మహిళా నాయకురాలు తాడి శకుంతల అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రాష్ట్ర ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని ఎండగడుతూ., బుధవారం విజయవాడలో రోడ్ షోకి రానున్న ప్రధానమంత్రి మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు బిసి, ఎస్సీ, ఎస్టీ బహుజన సంఘాల నుంచి ఆహ్వానం పలుకుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో తాడి శకుంతల మాట్లాడుతూ దారుణమైన పరిస్థితుల్లో వైసిపి పై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్దతికి వ్యతిరేకంగా జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టాలని చూస్తున్నాడన్నారు. గత ఆరునెలలుగా ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా లాయర్లు న్యాయపోరాటం చేస్తుంటే వ్యవస్థల్ని తారు మారు చేయటానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చి తుగ్లక్ తీసుకువచ్చిన ఈ



నల్లచట్టాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. జగన్ పరిపాలన విషయం పక్కన పెట్టి రెవెన్యూ చట్టంలోకి ప్రజల ఆస్తుల హక్కులలోకి ప్రవేశిస్తున్నాడని... జగన్ తీరు రాజ్యాంగ విరుద్దం..చట్ట విరుద్దమన్నారు.

జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి వారి ఆస్తుల పత్రాల జిరాక్స్ వారి దగ్గర పెట్టుకొని, ఒరిజినల్ డాక్యుమెంట్స్ అప్పగిస్తారా అని ప్రశ్నించారు. ఇడుపుల పాయ దగ్గర నుంచి బెంగుళూర్ ప్యాలెస్ వరకు లెక్కలేని ఆస్తులు ఇద్దరికి వున్నాయి. ఆ ఆస్తుల ఒరిజినల్ పత్రాలు అప్పగించి..జిరాక్స్ పత్రాలు మాత్రమే దగ్గర పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ చట్టం చేసినట్లు జగన్ ప్రచార సభల్లో మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. ప్రజా హక్కుల్ని కాలరాసిన కాలరాసిన వారు ప్రజాజీవితంలో ముందుకు వెళ్లలేదన్నారు.జగన్ కి ప్రాథమిక హక్కుల పట్ల కనీస జ్ఞానం లేని పరిస్థితి నెలకొందన్నారు.పేద బడుగు బలహీన వర్గాలు ప్రశ్నించరని...భరిస్తారని, తప్పులు,మోసాలు చేయవచ్చునని జగన్ అనుకుంటే కుదరదని..అలా అనుకోవటం జగన్ పొరపాటని చెప్పారు.మే 13న జరగబోయే ఎన్నికలు అన్యాయం, అవినీతి, న్యాయం ధర్మం మధ్య జరుగుతున్నాయని..ఈ సమరంలో ప్రజా మద్దతు ఎన్డీయే కూటమికి వుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని ఎన్డీయే కూటమి అభ్యర్థులు, విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ భారీ మెజార్టీతో గెలవనున్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే జగన్ తెచ్చిన ఈ దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేసేందుకు రెండో సంతకం చేయనున్నారని తెలియజేశారు. బుధవారం విజయవాడ లో ప్రధాన మంత్రి మోదీ, చంద్రబాబు , పవన్ కళ్యాణ్ నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.విజయవాడ స్థానిక వ్యవస్థల్లో ప్రశ్నించే తత్త్వం లేని నాయకులకి పదవులిచ్చి, పెత్తనం మరోకరు చేస్తున్నారని సజ్జల రామకృష్ణరెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధించారు. విజయవాడలో మేయర్ ఎవరో చెప్పలేని పరిస్థితి వుందన్నారు.దోచుకోవటమే పనిగా పెట్టుకున్న విజయవాడ మేయర్ కి కొండప్రాంతంలో నీళ్ల సమస్య కనిపించటంలేదా..ఆసమస్య గురించి ఎందుకు ఆలోచించటం లేదని ప్రశ్నించారు.స్థానిక వ్యవస్థలపై పెత్తనం చేసే సజ్జల రామకృష్ణ రెడ్డి కి విజయవాడ కొండ ప్రాంతంలో పది లక్షల మంది జనాభా వుంటే వారికి పట్టాలు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు కలగలేదో చెప్పాలన్నారు. విజయవాడ కార్పొరేషన్ బిల్డింగ్ ఎందుకు ఆగిపోయింది..అది కూడా మీ లెక్కల్లో వేసుకుని కబ్జా చేసే ఆలోచనతో ఒక రాయి కూడా వేయలేదా అంటూ విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో ప్రజా సోషలిస్ట్ కూటమి చైర్మన్ జై ఆంధ్ర జయబాబు పాల్గొన్నారు.

# జగన్ నాయకత్వంలోనే బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం

**-బీసీలను వంచించిన టీడీపీ**
**-బీసీలను టీడీపీ ఓటు బ్యాంక్‌గా వాడుకున్నది**
**-పదవుల్లో బీసీలకు మొండిచెయ్యి**

విజయవాడ పశ్చిమ,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీ వర్గాలను తన 14 ఏళ్ల పాలనలో ఘోరంగా వంచించారని ఏపీ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసీ అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసి, బీసీల ఓట్లతో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఎప్పుడు బీసీల గురించి ఆలోచించలేదు. అగ్ర వర్ణాలకు, ఆయన సామాజికవర్గానికి తప్పా ఏ రోజు బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేయాలని తలించలేదు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రస్తుత ఎన్నికల్లో సగానికి పైగా సీట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కేటాయించారు. బీసీలను ఉపముఖ్యమంత్రిగా, మంత్రులుగా అత్యధిక పదవులను కేటాయించి గౌరవించిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవటానికి బీసీలంతా సిద్ధంగా ఉన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బీసీలను వెనుకబడిన వర్గాలుగా కాకుండా సమాజానికి వెన్నుముక వంటి వారిని జగన్‌మోహన్‌రెడ్డి భావించి వారికి సమున్నతస్థాయిలో గౌరవించారన్నారు. తన లాంటి ఎందరో బీసీలకు ఉన్నత స్థానాలను కల్పించారన్నారు. బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించి సమాజంలో తల ఎత్తుకొని జీవించేలా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాను నిర్వహించింది. సమావేశంలో రాష్ట్ర టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ సుభాషిని రాష్ట్ర మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ రాష్ట్ర బీసీ డైరెక్టర్లు సీరం వెంకటరావు మజ్జి శ్రీదేవి శ్రీనివాస్ మంజు భార్గవి. మాజీ బీసీ కార్పొరేటర్లు సైకం సాయిబాబు వెంగళ శ్రీనివాసరావు. బీసీ నాయకులు. బట్టి పార్టీ శివ యాదవ్. పిల్ల సూరిబాబు. అయితా కిషోర్. నాగోతి కిషోర్. నాగరాజు. తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



# తంగిరాల సౌమ్య విజయం తథ్యం

కంచికచర్ల మే 7 మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గని ఆత్కూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ జైలాన్ చిన్న కుమారుడైన సీనియర్ టిడిపి మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ జానీ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థిని తంగిరాల సౌమ్య విజయాన్ని కాంక్షిస్తూ ముందస్తు అభినందనలు



తెలిపారు మంగళవారం నందిగామ పార్టీ కార్యాలయం లో సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోర్టల్ బ్యాలెట్ ప్రారంభం నుంచి వాతావరణ మార్పు వచ్చిందని, ఇదే మార్పు ప్రజల్లో కూడా వచ్చి కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు బుడ్డి మల్లికార్జునరావు ( బిఎంకె) మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ కూడా ఉన్నారు.

# అమలు కానీ హామీలు గుప్పిస్తూ కూటమి నమ్మించే కుట్ర పన్నుతోంది

**మచిలీపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రతి నెల వాలంటీర్లు ఇంటికి వెళ్లి ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుంటే.. దానిని ఓర్వలేక వృద్ధులను, దివ్యాంగులను నడి వేసవిలో



బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేయిస్తున్నారని, ఆ పాపం చాలదన్నట్లుగా మరోవైపు ల్యాండ్ టైటిల్ ఆక్ట్ పేరిట అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లకు మాయ మాటలు అమలు కానీ హామీలు గుప్పిస్తూ నమ్మించే కుట్ర కూటమి చేస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు. సోమవారం ఆయన మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 13, 14, 15వ డివిజన్లలో రామానాయుడుపేట, ఇంగ్లీష్ పాలెం, సుకర్లబాద్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు డివిజన్లలో మహిళలు ఆయనకు స్వాగతం పలికారు వైఎస్సార్ సిపి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి జగనన్న అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని కుట్రలు, పైఎత్తులకు ఎవరు నమ్మరని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నారని, ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసునని, ఎన్నికల సమయంలో ఓటుతో ప్రజలు సరైన సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హితమైన పరిపాలన అందించిన జగన్ ను ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి నిర్ణయం తీసుకొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమం అభివృద్ధి ప్రత్యేక హెూదా కోసం కాంగ్రెస్ కి ఓటు వేయండి: మందా వజ్రయ్య

నందిగామ, మే 7, మేజర్ న్యూస్: నియోజకవర్గం పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి మందా వజ్రయ్య మాట్లాడుతూఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేరలేదని పదేళ్లుగా వైసీపీ,టీడీపీలు పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్రంలో బీజేపీతో జాతకట్టి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని ఆరోపించారు. ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర ప్రజల సంక్షేమం అబి ,వృద్ధి కోసం,ప్రత్యేక హెూదా కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పెండ్యాల గ్రామంలో కూలీల కష్టాలను అడిగి తెలుసు కున్నారు. మరియు అక్కడ మైనార్టీ ఎదుర్కొన్న సమస్యలపై టీ తాగుతూ చర్చించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే 9 గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మహిళా మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల నేరుగా వారి ఖాతాలోకి రూ.8 వేల మూడు వందల ముప్పైమూడు అందజేసేందుకు తొలి సంతకం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటారు రవిబాబు, పిసిసి సభ్యురాలు చిట్లూరి ప్రభావతి, జిల్లా పార్టీ కార్యదర్శి వేల్పుల శివకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత నాది: సామినేని

**-అభివృద్ధే నా ఎజెండా**
**-ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా బాధ్యత తీసుకుంటా**
**-జిల్లాలోనే జగ్గయ్యపేట ను అగ్రగామిగా నిలుపుతా**
**-సామినేని ఎన్నికల ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం**

జగ్గయ్యపేట, మే 7, మేజర్ న్యూస్: మోసపూరిత హామీలు, అబద్దాలతో గద్దెనెక్కెందుకు కుతంత్రాలు చేస్తున్న చంద్రబాబు, జనసేనకు ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభానుఅన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని, మార్కండేయ బజారు, బంగారు పేట, చెరువు బజార్ తదితర ప్రాంతాలలో సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని తెలియపరుస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆర్థికంగా కష్టాలు ఎదురైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రతి ఒక్కరూ హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి



గెలుపు ఖాయమని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓటు వేసి మరోసారి నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసే బాధ్యతను నేను తీసుకుంటానని, ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా బాధ్యతగా ఉంటానని,ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాలని, మరోసారి మీరు బలపరిస్తే నియోజకవర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.





# 10వ డివిజన్‌లో అవినాష్ సోదరీ క్రాంతి ప్రచారం

విజయవాడ కృష్ణలంక, మేజర్ న్యూస్: విజయవాడ తూర్పు నియోజక వర్గం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరీ క్రాంతి మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ



పరిధిలోని ,ప్రజాశక్తి నగర్,టీచర్స్ కాలనీ,ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో దేవినేని క్రాంతి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్ధించారు.ఈ కార్యక్రమం లో 10 వ డివిజన్ ఇంచార్జ్ కరుటూరి హరీష్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గాలంటే బాబు రావాలి:కేశినేని జానకి లక్ష్మి

**-చంద్రబాబు వస్తే విద్యుత్ చార్జీలు పెరగవు**

**-పండుగ కానుకలు వస్తాయి**

**-32వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న బొండా సుజాత**

విజయవాడ,మేజర్‌న్యూస్ : జగన్ పాలనలో అడ్డూ అదుపూ లేకుండా నిత్యావసర వస్తువుల ధరల పెరిగిపోవటంతో పేద, మధ్య తరగతి వర్గాల



జీవన స్థితిగతులు బాగా దెబ్బతిన్నాయి. అధికారంలోకి రాగానే ధరలు నియంత్రించే చర్యలు చేపట్టి సామాన్యులపై భారం తగ్గించటంతోపాటు, విద్యుత్తు ఛార్జీలు పెంచకుండా చంద్రబాబు చర్యలు తీసుకుంటారని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్నికాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత 32వ డివిజన్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్ 1, 2, 3 లలో మంగళవారం ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. వీరిద్దరూ ఎన్నికల చైతన్యరథం పై నుంచి విక్టరీ సింబల్ చూపిస్తూ సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ జగన్ పాలనలో సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకి కానుకలు లేవన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే పేదలకి పండుగ కానుకలు వస్తాయని ప్రకటించారు. జగన్ పాలనలో అభివృద్ధి ఊసే లేదని, ఎన్డీయే అభ్యర్ధుల్ని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. బొండా సుజాత మాట్లాడుతూ విధ్వంసం చేసే రాక్షసుడికి ఓటేసి గత ఎన్నికలలో మోసపోయామన్నారు. ఆ ఓటే సిన తప్పుకి ఐదేళ్లుగా శిక్ష అనుభవిస్తున్నామనీ, ఇప్పుడు ఆ తప్పును సరిదిద్దుకునే అవకాశం ఓటు ద్వారా మనకు వచ్చిందనీ, సైకిల్ గుర్తుపై ఓటు వేసి జగన్ కి బుద్ధి చెబుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండీ రాకేష్, డివిజన్ కార్పొరేటర్ చెన్నగిరి రామమోహన రావు, డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పరసు నాగేష్, సెక్రటరీ మురళి జనసేన డివిజన్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యెలుగు వెంకటేశ్వరరావు, రవికుమార్ లతో పాటు లోటస్ ల్యాండ్ మార్క్ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.



## నందిగామ పట్టణంలో తంగిరాల సౌమ్య విస్తృత ప్రచారం

నందిగామ, మే 7, మేజర్ న్యూస్: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. నందిగామ పట్టణం 13,14 వార్డుల్లో తంగిరాల సౌమ్యకు ప్రజలు ఘనస్వాగతం పలికారు.



అడుగడుగునా పూలవర్షంతో సాధరంగా ఆహ్వానించి అభిమానం చాటుకున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడటంతో పట్టణంలో కూటమి అభ్యర్థి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఇంటింట ప్రచారం చేస్తున్నారు. పలువురు వైసీపీ నేతలు భారీగా టీడీపీలో చేరుతున్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలోలో అభివృద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని అన్నారు. మాయ మాటలతో మోసం చేస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. వీరులపాడు మండలం దాచవరం గ్రామం వైసీపీకి చెందిన సుమారు 15 కుటుంబాలు రామిసెట్టి సీతారామయ్య, శ్రీనివాసరావు, , చిట్టారెడ్డి వెంకటేశ్వర్లు, సాంబ, తోట రమేష్, చిట్టారెడ్డి గురవయ్య శ్రీనివాసరావు, రామకృష్ణలు మరియు నందిగామ పట్టమం 14వ వార్డు కు చెందిన గంగవరపు శ్రీనివాసరావు వారి అనుచరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్థానిక నేతల సమక్షంలో పసుపుకండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# టిడిపి వీడి వైసీపీలోకి చేరికలు

జగ్గయ్యపేట, మే 7, మేజర్ న్యూస్: పట్టణంలోని, రంగస్వామి బజారుకు చెందిన భారత లక్ష్మీనారాయణ (రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి),



సతీమణి పద్మావతి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చక ఆ పార్టీని వీడి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కోటా తిరుపతిరావు, దాసరి వినోద్, మంగోల్లు గ్రామానికి చెందిన సింగల వీరబాబు, టిడిపి పార్టీని వీడి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సుపరిపాలన కు ఆకర్షితులై పలువురు టిడిపిని వీడి వైసీపీలో చేరుతున్నారని పార్టీ వీరికి అండగా ఉంటుందని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అవినాష్ ను ఆశీర్వదించండి-బెల్లం దుర్గ

విజయవాడ కృష్ణలంక,మేజర్‌న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రామలింగేశ్వర నగర్ లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మంగళవారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ లో



ప్రతీ ఒక్కరికి నమూనా బ్యాలెట్ చూపిస్తూ ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ప్రతీ ఒక్కరికీ సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలంటే రాష్టం లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారం లోకి వస్తేనే ఇవి కొనసాగుతాయి. తూర్పు నియోజకవర్గం లో దేవినేని అవినాశ్ కు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ఫోటోరైటప్: 7ఎంటిఎం6

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : స్వీప్ ద్వారా ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, షార్ట్ ఫిల్మ్ పోటీల్లో విజేతలకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం తమ చాంబర్స్ లో అభినందించి మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరచడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం కాగలదని,ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ వంటిదని, ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. స్వీప్ ద్వారా ఓటర్లను ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన



8, 9, 10 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం, షార్ట్ ఫిలిం ద్వారా ఓటర్లను చైతన్య పరచడం వంటి పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉయ్యూరు శ్రీ శ్రీనివాస అక్షరాలయం విద్యార్థిని కె.కళ్యాణి, స్థానిక జై హింద్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని తిరుమని వెంకటేశ్వరమ్మ, అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన విద్యార్థి పి. సుహాస్ ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందగా, ప్రథమ బహుమతి విజేతకు 5000/- ద్వితీయ బహుమతి విజేతకు 3000/- తృతీయ బహుమతి విజేతకు 2000/- చొప్పున నగదు బహుమతులు, మెడల్స్ కలెక్టర్ అందజేశారు. షార్ట్ ఫిలిం విజేతలలో స్థానిక ఎస్వి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆర్. జగదీశ్వరి, బాపులపాడు మండలం ఆరుగొలను జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఏ ఉషాకుమారి, కృత్తివెన్ను మండలం సంగమూడి జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన డ్రాయింగ్ టీచర్ వి.పౌలురాజు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందగా, ప్రథమ బహుమతి విజేతకు 10,000/-, ద్వితీయ బహుమతి విజేతకు 8,000/-, తృతీయ బహుమతి 7000/- నగదు బహుమతులు, మెడల్స్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి కె చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కె యూ లో శరవేగంగా భవనాల నిర్మాణం

**– ప్రారంభానికి సిద్ధంగా ' ఫుడ్ కోర్టు '**

**– తుది దశలో ' ఫార్మసీ కళాశాల'**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న పలు భవనాల నిర్మాణ పనుల పట్ల ఏ పి ఈ డబ్ల్యు ఐడిసి చీఫ్ ఇంజనీర్ బి. గోపీచంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను మంగళవారం ఇతర అధికారులతో కలిసి పూర్తి స్థాయిలో పరిశీలించారు. బ్యాంక్, ఆహారశాల, ఫార్మసీ కళాశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనుల పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన కాంట్రాక్టర్ ,అధికారులకు కు పలు సూచనలు



చేశారు. ఫుడ్ కోర్టు నిర్మాణ పనుల పూర్తి కావడం తో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఫార్మసీ కళాశాల నిర్మాణ పనుల తుది దశ కు చేరుకున్నాయి. విశ్వవిద్యాలయం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణ పనుల ముమ్మరంగా జరుగుతున్నాయి. చీఫ్ ఇంజనీర్ తో పాటు సంభందిత విభాగం అధికారులు, యూనివర్సిటీ ఇంజనీర్ ఇన్చార్జి జి. సూర్య నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ముస్లిం ల అభ్యున్నతి కోసం కృషి చేసినది జగనన్న ప్రభుత్వమే

## తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడ కృష్ణలంక,మేజర్న్యూస్ : ముస్లిం ప్రజల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి అభ్యున్నతి కి కృషి చేసిందని విజయవాడ తూర్పు నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. మంగళవారం 19 డివిజన్ లబ్బీపేట లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ రెహానా నాహిద్ కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మసీదు లో ముస్లిం సోదరులు ఆయన కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం డివిజన్ లో ఉన్న పలు విధుల లో ప్రచారం చేస్తు తమ అమూల్య మైనా ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేశారు. ముస్లిం మైనారిటీల కు పూర్తి రక్షణ కల్పిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి మైనార్టీ కార్పోరేషన్ ఎర్పాటు చేసి వారికి ఆర్థిక సాయం అందజేసింది అన్నారు.ముస్లిం ఆడా బిడ్డల వివాహాల కోసం శాధి ముబారక్ పథకం కింద ఆర్థిక సాయం చేసిందని ఆయన తెలిపారు.19 వ డివిజన్ లో సంక్షేమ పథకాలు అమలు చేసి,కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశాంఅన్నారు.దోభిఖన లొ షెడ్లు



వేశాం. మైనార్టీల చిరకాల కోరిక అయిన షాధిఖనకు రెండు కోట్లుసైట్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాంరాబోయే రోజుల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తాం.గద్దె అసమర్ధ ఎంఎల్ఏ అని కేశినేని నాని అన్నారు.పది సంవత్సరాలపాటు గద్దె తో కలిసి పని చేసిన అతనే చెప్పారు.గద్దె రెండు వేల కోట్ల అభివృద్ధి పనులు చేస్తే అవి ఏమి ఐపోయాయి ప్రజలకు చెప్పాలి అన్నారు.సొల్లు కబుర్లు చెప్పటం కాదు కళ్ళకు చూపించి మాట్లాడునువ్వు గన్ మెన్లు వాడకపోవటానికి కారణం మి చీకటి వ్యవహారాలు తెలుస్తాయనిపేకాట ,బెట్టింగ్, గంజాయి వ్యవహారాలు ప్రజలకు తెలుస్తాయని సెక్యూరిటీ కి దూరంగా ఉన్నారు.కాల్ మని సెక్స్ రాకెట్ ద్వారా మహిళల జీవితాలు నాశనం చేసింది నీవు కాదా అని ప్రశ్నించారు.ప్రజలు ముందు మంచిగా ఉంటూ గద్దె కి నటించటం అలవాటు.నికు దురలవాట్లు లేవని ప్రమాణం చేసే దమ్ము ఉందాఅన్నారు.కరోనా సమయంలో ఎక్కడ దాక్కున్నావో కూడా ఎవరికీ తెలియదు .ప్రతి డివిజన్ లో అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం మేదే ముస్లింలకు నువ్వు ఏమి చేశావో చెప్పగలవాగద్దె అనురాధ మోడీని తీడుతూ గతంలో కవితలు రాసిందిఇప్పుడు ఏం మొహం పెట్టుకొని మోడీ దగ్గర కి వెళతారు.మోడీకి క్షమాపణ చెప్పి రేపు అతని పర్యటనకి వెళ్ళండిప్రజలు టీడీపి నేతలు నీ నమ్మే పరిస్థితిలో లేరు.మేము నితి నిజాయితీ తో చేసిన పనులు మాత్రమే చెప్పుకొని ప్రజల ముందుకు వేస్తున్నాం.ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా నిలిచిన నాకు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది

మచిలీపట్నం, మేజర్న్యూస్ : నోబెల్ కళాశాల నందు తన ఓటు హక్కును స్వయంగా వినియోగించుకున్న జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయిూం అస్మి అన్నారు. ఆయన యొక్క ఓటు హక్కును నోబుల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న బ్యాలెట్ ఓటింగ్ ద్వారా వినియో గించుకొని అన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు పాల్గొనే అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలీస్ శాఖ యొక్క ఓటింగ్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ యొక్క ఓటు హక్కును విరివిగా వినియోగించుకున్నారు.




## ఎన్నికలకు సంబంధించిన విజ్ఞాపనలు ఫిర్యాదులు చేయవచ్చు సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లాలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏవైనా విజ్ఞాపనలు ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తాను గన్నవరం కేసరపల్లిలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథి గృహంలో బస చేస్తున్నట్లు, విషయ తీవ్రతను బట్టి సెల్ నెంబర్ 871 2693654 సంప్రదించవచ్చని తెలిపారు.



## వైసీపీ ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకుందాం

### జడ్పీటీసి రత్నకుమారి

కృత్తివెన్ను మే 7 మేజర్ న్యూస్. ప్రతి ఇంటికి మేలు జరిగే విధంగా పరిపాలన సాగిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరల అధికారంలోకి తీసుకొచ్చేలా మనమందరం కలిసి ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని జెడ్పీటిసి మైల రత్నకుమారి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న గొల్లపాలెం ఎటిపవర్ గ్రామంలో



ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి పేదవాడిని ఆదుకునే విధంగా సుపరిపాలన అందిస్తున్న జగనన్నను రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని, పెడన నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పాల రాముని, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళుతూ బ్యాలెట్ నమూనా పత్రాన్ని వారికి అందించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెనుమాల సునీల్, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, ఎంపీటీసీ కొల్లాటి మహాలక్ష్ముడు గ్రామ కన్వీనర్ నల్లగంగుల సాల్మన్ రాజు, కొప్పాడ సురేష్, మైల రమేష్, ఫిషరీస్ సొసైటీ ప్రెసిడెంట్ కొప్పాడ ఏడుకొండలు, యాళ్ల దాసు, కార్తీక్, శ్రీరాములు, వీర మల్లేశ్వరరావు, రామకృష్ణ, దీప్తి మహంతి, కొప్పాడ వెంకటేశ్వర్లు, పెంటయ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదు

## మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.

గన్నవరం,మే7, మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



అన్నారు. మంగళవారం గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామం లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 90% పూర్తి చేస్తామని డబ్బాలు కొడుతున్న వైసిపి నాయకులు జగన్ రెడ్డి గత ఎన్నికల్లో అక్కచెల్లెళ్లకు ఇచ్చిన మద్య నిషేధాన్ని ఎందుకు అమలుపరచలేదో చెప్పాలన్నారు. ఆయన మద్య నిషేధాన్ని అమలు చేయలేదు సరి కదా మరో పాతిక సంవత్సరాల పాటు మద్యనిషేధం అమలు చేసే అవకాశం కూడా లేకుండా అక్క చెల్లెమ్మలకు ద్రోహం చేశాడు అన్నారు. 2000 రూపాయల ఫించను 3000 చేస్తానని హామీ ఇచ్చి ఆ హామీని దశలవారీగా అని మాట మార్చి అవ్వ తాతలకు అన్యాయం చేశారన్నారు. ఇక అమ్మ ఒడి పేరుతో చదువుకున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి కింద 15000 ఇస్తానని హామీ ఇచ్చి అనంతరం కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి అంటూ మరో బిడ్డ చదువుకునే అవకాశం లేకుండా చేసి పక్షపాతం గా వ్యవహరించారన్నారు. ప్రాంతాలు చూడం రాజకీయాలు చూడం మతాలు చూడం కులాలు చూడం అంటూ చెప్పిన జగన్ రెడ్డి తాను ఆ మాటను నిలబెట్టుకుంది ఒక్క సంఘటనలోనే అన్నారు అది పన్నుల పెంపులో మాత్రం అందరి పైన భారాన్ని మోపాడు అన్నారు ఫలితంగా బడుగు బలహీన వర్గాలకు మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర ధరలు పెరిగి వారి జీవన ప్రమాణాలు దిగజారాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అన్నారు ఆయన వచ్చాక ప్రజా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధిని సమపాళ్లల్లో ముందుకు తీసుకువెళ్తారన్నారు. సంపదను ఎలా సృష్టించాలో తెలిసిన వ్యక్తి చంద్రబాబు అని ఆ సంపాదన సృష్టించి దానిని ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తారు అన్నారు ఐదు సంవత్సరాల లో 20 లక్షల ఉద్యోగాల కల్పన యువగల నిధి కింద నిరుద్యోగ భృతి మహిళ శక్తి పథకం కింద సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలుపరిచే వ్యక్తి చంద్రబాబు నాయుడు ఒక్కడే అన్నారు. అదేవిధంగా మచిలీపట్నం పార్లమెంట్ జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ని, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగు మహిళలు పాల్గొనడం జరిగింది.

# జగన్ క్రైస్తవులను ఎదగనీయటం లేదు:టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

**-ఈటె స్వామి దాస్**
**-క్రైస్తవుల పాలిట సైతాన్ జగన్**
**-మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం**
**-విమలారెడ్డిని రంగంలోకి దింపిన జగన్**

విజయవాడ , మేజర్ న్యూస్ : నేను వున్నాను....నేను విన్నాను... నా ఎస్టీ, నా ఎస్సీ బిడ్డలంటూ క్రైస్తవులను జగన్ నమ్మించి మోసం చేశాడు. జగన్ క్రైస్తవులను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశాడు..అందుకే ఎదగనీయకుండా క్రైస్తవులకు తీవ్ర ద్రోహం చేశాడని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాస్ విమర్శించారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్ల మెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జగన్ క్రైస్తవులకి చేసిన మోసాలను ప్రశ్నిస్తూ...టిడిపికే క్రైస్తవుల మద్దతు వుందని తెలిపేందుకు ఈటె స్వామిదాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ క్రైస్తవుల ఓట్ల కోసం బ్రదర్ అనిల్, విజయమ్మను పంపించి అధికారంలోకి వచ్చిన జగన్...27 పథకాలు రద్దు చేసి తీవ్ర అన్యాయం చేశాడని మండిపడ్డారు. ఇప్పుడు జగన్ విమలారెడ్డిని రంగంలోకి దింపాడని అయితే జగన్ మోసాలు అర్ధమైన దళితులు ఐదేళ్లుగా తమని పట్టించుకోని విమలా రెడ్డి ఓట్లు అడగటానికి ఎందుకు వస్తున్నట్లు ప్రశ్ని స్తున్నారని చెప్పారు. విమలారెడ్డి మాటలు నమ్మి మరోసారి మోసపోవటానికి సిద్దంగా లేమన్నారు. జగన్ మోసాలు, కపట మాటలు క్రైస్తవులు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు.చంద్రబాబు హయంలో విదేశీ విద్య ద్వారా 68 క్రైస్తవ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవటానికి వెళ్లితే..జగన్ పరిపాలనలో ఎంతమంది వెళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన పాలనలో చంద్రబాబు 277 చర్చి నిర్మాణాలు జరిపిస్తే ...జగన్ మోహన్ రెడ్డి ఒక చర్చి నిర్మాణానికి కూడా రూపాయి సాయం చేయలేదన్నారు. ఇక క్రైస్తవులకి ఎంతో పుణ్యస్థలం జెరసలెం..ఈ యాత్రకి చంద్రబాబు రెండు వేల ఐదువందల మందిని పంపిస్తే...జగన్ రెడ్డి ఒక క్రైస్తవుడ్ని కూడా పంపించలేకపోయాడని ఎద్దేవా చేశారు. క్రైస్తవుడని చెప్పుకునే జగన్ రెడ్డి ఎందుకు క్రైస్తవులకి సంక్షేమం అందించటంలో, సాయం చేయటంలో వెనకడుగు వేస్తున్నాడో ఓట్లు అడగటానికి వచ్చే ముందు వైసిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. మన సంక్షేమం గురించి ఆలోచించే చంద్ర ్బాబును ముఖ్యమంత్రి గా చేయటానికి రాష్ట్రంలోని క్రైస్తవులందరూ సిద్దంగా వున్నారని తెలిపారు. ఇందుకోసం టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివానథ్ ను, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించేందుకు కష్టపడతామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి క్రిస్టియన్ జెల్ అధ్యక్షులు ఊర్ల మోహన్రావు, టిడిపి క్రిస్టియన్ సెల్ సభ్యులు శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# గుడివాడలో టిడిపికి బిగ్ షాక్

**-గుడ్ మెన్ పేట టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరిక**

**-ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో వైసీపీలో చేరిన తంగిరాల మోహన్ దాస్**

**-మాజీ కౌన్సిలర్ వాణి వందలాది మంది కార్యకర్తలు**

**-దాస్ చేరికతో గుడ్ మేన్ పేటలో టిడిపి ఖాళీ**

**-ఎన్నికల్లో ఎస్సీ కమ్యూనిటీ ఓటుతోనే గెలుస్తున్నానని నేను గర్వంగా చెప్పగలను**

గుడివాడ,,మేజర్న్యూస్: గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. సీనియర్ టిడిపి నాయకులు తంగిరాల మోహన్ దాస్ నాయకత్వంలో వందల మంది టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏలూరు రోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోహన్ దాస్ మరియు వందలాది అనుచరులకు ఎమ్మెల్యే కొడాలి నాని పార్టీ కండవాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ముందుగా పట్టణంలోని గుడ్ మెన్ పేట నుండి..... వైసిపి కార్యాలయం వరకు మోహన్ దాస్ వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. దాస్ చేరికతో గుడ్ మాన్ పేటలో టిడిపి పూర్తిగా తుడుచుకుపెట్టినట్లు అయిపోయింది. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ.మోహన్ దాస్.... మాజీ కౌన్సిలర్ వాణి వైసీపీలో చేరడంతో గుడ్ మెన్ పేటలో టిడిపి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు.తాను శాసనసభ్యుడిగా ఉన్న 20 ఏళ్లలో.....ఎప్పుడూ కులాలు....మతాల గురించి ప్రస్తావించిన సందర్భాలు లేవన్నారు.అందరం కూడా మానవ సంబంధాలతో కులాలు మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించే వాళ్ళమని,ఈరోజు కొంతమంది కులాలను అడ్డం పెట్టుకొని మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేసుకోవడానికి కూటమి కట్టారని కొడాలి నాని



విమర్శించారు.బిజెపిని తీవ్రంగా వ్యతిరేకించి మతతత్వ పార్టీ అని దూషించిన చంద్రబాబు.... అధికారం కోసం తిట్టిన బిజెపితోనే జత కట్టారన్నారు. అవసరం కోసం గాడిద కాలు పట్టుకునే స్వభావం ఉన్న వ్యక్తి చంద్రబాబని కొడాలి నాని ఎద్దేవ చేశారు.సీఎం జగన్ నేను కలిసినప్పుడు నుండి... ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన.....వాళ్ల గుండెల్లో నన్ను నిలుపుకొని దళిత జాతి కంచుకోటలుగా మాకు అండగా నిలబడ్డారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మంత్రి పదవుల్లో.... నామినేటెడ్ పోస్టుల్లో.... దళిత జాతికి అగ్రస్థానం ఇచ్చిందన్నారు.75 ఏళ్ల స్వతంత్రం వచ్చిన తర్వాత గుడివాడలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తొలిసారి దళితులకు ఇచ్చామని,అనేక జనరల్ స్థానాల్లో ఎంపీపీలుగా... చైర్మన్ లుగా దళితులకు పదవులు ఇచ్చామని కొడాలి నాని పేర్కొన్నారు.రాష్ట్రంలో 80 శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు సీఎం జగన్ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. మాకు వ్యతిరేకంగా ఓటు వేస్తానంటే మహిళలు ఇళ్లల్లో భోజనం పెట్టే పరిస్థితి కూడా లేదని కొడాలి నాని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ సోదరుల అండతో జులై ఐదో తేదీన మా గెలుపుకు రాజమార్గం ఏర్పడుతుందన్నారు. గుడ్ మేన్ పేట సోదరుల స్మశాన వాటిక సమస్యను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని కొడాలి నాని పేర్కొన్నారు.

గుడివాడ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్ దాస్, తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ తంగిరాల వాణి, మైలవరపు చిట్టిబాబు, కందుల కోటయ్య, కందుల మోషే, తిమోతి, రమేష్, విజిల్, ఇజికియా, జోసఫ్, వెంకటరమణ, సునీల్, రంజిత్, ఏసుబాబు, పెద్దోడు, తదితర వందలాది మంది అనుచరులు ఎమ్మెల్యే నాని సమక్షంలో వైసిపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, కొడాలి చిన్ని,పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్,వైసిపి నాయకులు పొంగిలేటీ జయరాజు, కేజే విక్టర్ పాల్, వెంపటి సైమన్, తోట రాజేష్, మామిళ్ళ ఎలీషా, పలువురు వైఎస్ఆర్సిపి నేతలు, పెద్ద సంఖ్యలో గుడ్ మెన్ పేట వాసులు పాల్గొన్నారు.

# జగన్ ను గద్దె దించి చంద్రబాబు అసెంబ్లీకి పంపించాలి

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-మహిళలతో మాటామంతీ కార్యక్రమం**

**-కార్యక్రమంలో పాల్గొన్న బొండా సుజాత**

విజయవాడ, మేజర్ న్యూస్ : అభివృద్ధి చేసే నాయకుడు కాదని విధ్వంసం చేసే రాక్షసునికి ఓటేసి ఐదేళ్లుగా శిక్ష అనుభవిస్తున్నాం. అందుకే ఈ ఎన్నికల్లో జగన్ ను గద్దె దించి, చంద్రబాబు ను అసెంబ్లీకి పంపించాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే



అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత 33వ డివిజన్ సత్యనారాయణ పురం, 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ మహిళలతో మాటా మంతీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.



ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, నిరుద్యోగులకు ఉద్యోగం లేదు, సురక్షిత తాగునీరు లేదు, వ్యవసాయానికి సాగునీరు లేదు, అసమర్థ నాయకుడైన జగన్ ని అధికార పీఠం నుంచి దించి.రాష్ట్రాన్ని బాగు చేసే సమర్థవంతమైన చంద్రబాబు నాయుడ్ని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ స్థానిక డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 11వ వార్డులో

# తెలుగు తమ్ముళ్ల ముమ్మర ప్రచారం

నందిగామ, మే 7, మేజర్ న్యూస్బీ పట్టణంలో 11వ వార్డు నందు ఈనెల 13వ తారీకు జరగబోవు ఎన్నికలలో కూటమి అభ్యర్థులు తంగిరాల సౌమ్య మరియు కేశినేని శివనాథ్ చిన్ని విజయాన్ని కాంక్షిస్తూ వార్డులో ప్రతి ఇంటికి




తిరిగి కరపత్రాలను అందజేశారు.సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీని అందజేయాలని అభ్యర్థించారు. సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పాకుల శ్రీనివాసరావు, మండవ పిచ్చయ్య, షేక్ షఫీ, శంకర్, చావా సతీష్, హరి కిరణ్, అన్న బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ ఇన్చార్జిని కలిసిన

# కూటమి నాయకులు

మచిలీపట్నం, మేజర్ న్యూస్:రాష్ట్రంలో కూటమి అభ్యర్థులైన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులు కచ్చితంగా విజయం సాధిస్తారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్రరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు యశ్వంత్ అనురాగ్ నాయుడు, బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఇన్చార్జ్ సిద్ధార్థ్ నాథ్ సింగ్ ను విజయవాడలో



మర్యాదపూర్వకంగా కలిసి చెప్పారు. కృష్ణాజిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులు అత్యంత భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని వారు వివరించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నారని అన్నారు.



# సనత్ నగర్ జోగి రాజీవ్ ప్రచారం

తాడిగడపలి, మేజర్ న్యూస్: పట్టణంలోని సనత్ నగర్ నందు ఇళ్లను సందర్శిస్తూ " గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ " కార్యక్రమంలో పాల్గొ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని మాజీ మంత్రి, పెనమలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జోగి రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మన నందిగామ -

# మన మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

నందిగామ,మే7,మేజర్న్యూస్ : పట్టణంలో 6 వ వార్డ్ లో కౌన్సిలర్ యాకూబ్ (అలి అలియాస్ కట్టప్ప), వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు దుబాయ్ కరీముల్ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్న , బండారు విజయ లక్ష్మి , కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఫ్యాను గుర్తు కి ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ .



మొండితోక జగన్మోహనరావు ని గెలిపించాలని జై- జగన్ జై జై - జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మన నందిగామ - మన మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్ల కు అందజేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకూబ్ అలి (అలియాస్ కట్టప్ప), దుబాయ్ కరీముల్ల మాట్లాడుతూ డాక్టర్. మొండితోక జగన్మోహనరావు గారు నందిగామ ఎమ్మెల్యేగా మంచి మెజారిటీ తో గెలుస్తారని ఆకాంక్షించారు.